

మేమంతా
సిద్ధం!
నేడు మదనపల్లె నియోజకవర్గానికి
మేమంతా సిద్ధం
బస్సు యాత్ర కు
మరియు భారీ బహిరంగ సభ కు
విచ్చేయుచున్న
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక
స్వాగతం - సుస్వాగతం
సభా వేదిక:
టిప్పు సుల్తాన్ గ్రౌండ్స్,
నీరుగట్టువారిపల్లి, మదనపల్లి
తేది: 02.04.2024
సమయం: మ॥ 3.00 గంటలకు
పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి
రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి
ఎస్.నిస్సార్ అహమ్మద్
మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
డా॥ దేశాయ్ తిప్పారెడ్డి
Ex. MLC & MLA - Madanapalli

క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు



ఆర్ఎంపీ వైద్యులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ సి.నారాయణరెడ్డి

రాయచోటి అర్బన్: జిల్లా గ్రామీణ వైద్యుల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని పట్టణానికి చెందిన ప్రైవేటు వైద్యుడు నారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కె.వి.యస్.నాయుడు, ఎం. రవీంద్ర, కోశాధికారి దొరబాబు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం



వేదవ్యాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

చిట్వేలి: ఎస్సీ కో-ఆపరేటివ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గుంటి వేదవ్యాస్‌ను వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, తదితరులు వేదవ్యాస్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, ఉప సర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిట్టపల్లి రవీంద్ర, పద్మాకర్, శ్రీను, సర్పంచ్, చంద్ర, నాగేష్, ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, సుధా పాల్గొన్నారు.

నవోదయకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

పుల్లంపేట: పుల్లంపేట మండలంలోని ప్రత్యూష హైస్కూల్‌కు చెందిన ఎస్ భావన సాయి, సి లలిత అనే ఇద్దరు విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ భాను ప్రసాద్ తెలిపారు. ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థులకు నవోదయకు ఎంపిక కావడం ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహులు, రవీంద్రబాబు, రాధ, వాసుదేవరాజు, సుధాకర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు చెల్లించండి



సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతున్న సచివాలయ ఉద్యోగులు

లక్కిరెడ్డిపల్లి: మండలంలో సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతినెల సకాలంలో జీతాలు చెల్లించాలని సచివాలయ ఉద్యోగులు సోమవారం ఎంపీడీఓ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూరిరాజుగారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి నెలసరి జీతాలు సరిగా ఇవ్వడం లేదని ఎంపీడీఓకు వివరించారు. ఫిబ్రవరి నెలలో కూడా సచివాలయ ఉద్యోగులు హెల్త్ కార్డ్స్ రిపోర్ట్ సరిగా లేదని మీకు బిల్లు పెట్టడం లేదని డీడీఓ చెప్పినట్లు ఉద్యోగులు తెలియజేశారు. ఈ విషయంపై ఎంపీడీఓను సంప్రదించగా ఆయన డీడీఓతో మాట్లాడి మీకు బిల్లు పెట్టే విధంగా చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కడప కార్పొరేషన్: నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. యానాదయ్య ఆధ్వర్యంలో 'జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం' కరపత్రాలను సోమవారం చలమారెడ్డిపల్లెలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు అడిగినవన్నీ ఇచ్చిన జగనన్నకు తోడుగా తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ దేశంలో ఎక్కడా లేని విధంగా నాయీ బ్రాహ్మణులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ పరంగా అత్యున్నత అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా నాయీ బ్రాహ్మణులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. గుర్రప్ప, రాష్ట్ర కార్యదర్శి జి. క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలుద్దాం

- సంక్షేమ, అభివృద్ధి ఫలాలు కొనసాగాలంటే మరోమారు జగనన్న సీఎం కావాలి
- శిబ్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



శిబ్యాల గ్రామంలో ఇంటింట ప్రచారంలో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతున్న శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి: సీఎం జగన్ మోహన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామంలో రెండోరోజు ఉదయం 5.30గంటలకే ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలోని నార్వపల్లె, బలిజపల్లి, రెడ్డివారిపల్లి, దళితవాడ, సిద్దారెడ్డిపల్లె కాలనీ, రోడ్డు వార దళితకాలనీ, శిబ్యాల కస్బా, నక్కల మెగ్రము రాచపల్లె, వైకుంఠ రాచపల్లె, చెర్లోవాండ్లపల్లె, తురకపల్లె, కొత్త వాండ్లపల్లెలలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును వివరిస్తూ మరింత సంక్షేమం, అభివృద్ధిపాలన అందాలంటే జగన్‌ను మరోసారి సీఎంను చేయాలని ఇటింట ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిలకు ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పెన్షన్లకోసం మళ్లీ ఎదురు చూపులే.....

టీడీపీ హయాంలో పింఛన్ అందుకునే వరకు ప్రతిరోజూ కన్నీళ్లు వచ్చేవి, ఎప్పుడిస్తారో తెలిసేది కాదు, ప్రతిరోజు పంచాయతీ కార్యాలయం దగ్గర పడిగాపులు కాయాల్సి వచ్చేది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మా కష్టాలు తొలగిపోయాయంటూ .. గ్రామంలోని వృద్ధులు ఎమ్మెల్యేతో చెప్పుకొచ్చారు. వలంటీర్లు ప్రతి నెల 1వ తేదిన మా ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తున్నారని, ఇప్పుడు మళ్లీ సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకునే పరిస్థితులు ఏర్పడటం ఆందోళన కలిగిస్తుందన్నారు. టీడీపీ నేతల కుట్రలు, కుతంత్రాలకు ఓటుతో బుద్ధి చెబుతామని వృద్ధులు స్పష్టం చేస్తున్నారు. ప్రచారంలో స్టేట్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్లు పోలు సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాజి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ ఉపేంద్రరెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి నారాయణ రెడ్డి, సర్పంచ్ నాగవేణి నాగేశ్వరరావు, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకటనరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా సంఘం సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, శంకరన్న, పగడాల సాయిరాం, నాగరాజు, రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్, వెంకటరామిరెడ్డి, శ్యాముద్, నరసింహులు, శంకర్ రెడ్డి, భద్రరాజు, యర్రపు రెడ్డి బ్రహ్మానందరెడ్డి, మాధవరం రమేష్ రెడ్డి, రామ్, పగడాల రాజేష్, వెంకటేశ్వరరెడ్డి, రాజగోపాల్ రఠెడ్డి, లక్ష్మిరెడ్డి, హరినాథ్ రెడ్డి, సాంబ, మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ అమర, రంగారెడ్డి, శెట్టిగారి వెంకటేశ్వర్లు, నవీన్ రాజు, జి వెంకటయ్య, వెంకటేశ్వరరెడ్డి, సీఎల్ నరసింహులు, పెమ్మాడపల్లె ప్రతాప్ రెడ్డి, సాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మరోసారి జగనన్నను ఆశీర్వదించండి



నూలివీడులో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మండల ఇన్‌ఛార్జ్ గడికోట సుధీర్‌రెడ్డి

గాలివీడు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని మండల వైఎస్సార్‌సీపీ పార్టీ ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నూలివీడు గ్రామంలో మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. నవరత్నాలను ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ జగన్ పాలన సాగించారన్నారు. ఓటర్లందరూ మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మద్దతుగా నిలవాలని కోరారు. ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, ఎంపీటీసీలు అమానుల్లా, సచివాలయం కన్వీనర్ చీపాటి రాజగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, జల్లా మల్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్ఆర్ బాష, మహమ్మద్‌రఫీ, బీసీ నాయకులు యల్లప్ప, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా దాహార్తి తీర్చండి సారూ

-ఖాళీ బిందెలతో కలెక్టరేట్ ఎదుట నిరసన



కలెక్టరేట్ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన చేస్తున్న దళితవాడకు చెందిన మహిళలు

రాయచోటి అర్బన్: తాగునీటి కోసం ఖాళీబిందెలతో వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్న తమకు తాగునీటినందించి పుణ్యం కట్టుకోవాలని రాయచోటి రూరల్ మండలం బొట్లచెరువు గ్రామం గుంటిమడుగు దళితవాడ వాసులు విన్నవించారు.ఈ మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఖాళీబిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితవాడ వాసుల అవసరాల కోసం ఒక చేతిపంపు ఉందన్నారు. అందులో నీరులేకపోతుండడంతో తాము కిలోమీటర్ల దూరంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పలు సందర్భాలలో రైతులు సైతం తమ పొలాలకు నీరు సరిపోవడం లేదంటూ తమను నీటిని తీసుకెళ్ళకుండా అడ్డుకుంటున్నారన్నారు. అనంతరం కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌ను కలుసుకుని వినతిపత్రం సమర్పించారు.

గ్రామాల్లో నీటి సమస్యలను పరిష్కరించండి



గ్రామాల్లో నీటి సమస్యపై అధికారులతో సమీక్షా సమావేశంలో ఎంసీ మద్దిలేటి

రామాపురం: మండల పరిధిలో నీటి సమస్యలు గల గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లో నీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎంసీ మద్దిలేటి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ భవనంలో ఆయా శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా ఏర్పాటు చేయాలని, నీటి సదుపాయం లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు , ఏపీఓ సురేంద్రనాథ్‌రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

మదనపల్లె : ముఖ్యమంత్రి సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర, బహిరంగ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వైఎస్సార్ సీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నాయకులు, కార్యకర్తలు ఎటువంటి బైక్‌ర్యాలీలు నిర్వహించవద్దని, డీజే వాహనాలు ఏర్పాటు చేయవద్దన్నారు. సొంత వాహనాలకు పార్టీ జెండాలు, ఇతర మెటీరియల్ కట్టవద్దని అందులో సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులపై ఎన్నికల కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించింది. ఈ విషయంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఈసీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఘనంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు

రాయచోటి టౌన్ : అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ షిరిడీ సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయ ధర్మకర్త డాక్టర్ బయారెడ్డి, డాక్టర్ సంగమ్మ ఆధ్వర్యంలో వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా సాయినాథుడి విగ్రహ ప్రతిష్ట చతుర్వింశతితమ పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు మహాగణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం స్వస్తి పుణ్యాహావానము నిర్వహించిన తరువాత రాత్రి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం పట్టణ పురవీధులలో నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం అంగరంగ వైభవంగా చెక్ సోస్టు నుంచి బంగ్లా వరకు అక్కడ నుంచి ఆర్టీసీ బస్టాండ్, గాలివీడు రోడ్డు, కంసలవీధి, బ్రాహ్మణ వీధి, లక్ష్మీపురం మీదుగా మదనపల్లె రోడ్డు నుంచి తిరిగి సాయినాథుడి మందిరానికి చేరుకున్నారు. ఈ వేడుకలలో ఆలయ ఇంజనీరు లయన్ నాగేశ్వరావు దంపతులు, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి



చిన్నమండెంలో మానవహారంగా ఏర్పడ్డ అధికారులు

చిన్నమండెం : ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఓటర్లకు అవగాహనా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటుహక్కు వజ్రాయుధమని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి విగ్రహం

పీలేరు రూరల్ : మండలంలోని వేపులబైలు పంచాయతీ కంచంవారిపల్లె వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో రెండు రోజులుగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయంలో హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలోఅర్చకులు శ్రీనివాస దీక్షితులు, గుడి నిర్వాహకార్యదర్శి వెంకటాచలపతి, గ్రామస్తులు నాగభూషణంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భవనం వెంకటరమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, లోకనాథ రెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెప్పింది చేశాం.. ధైర్యంగా ఓటడుగుదాం

- ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



మేము సిద్ధం....మా బూత్ సిద్ధం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె: వైఎస్సార్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించి ధైర్యంగా ప్రజలను ఓటు అడగాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కొర్లకుంట క్రాస్ రోడ్డులో ఏపీటీడీసీ డైరెక్టర్, వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అధ్యక్షతన మండలంలో బూత్ కమిటీల మేము సిద్ధం, మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది కలిసివచ్చినా జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే ఎదుర్కొని విజయం సాధిస్తారన్నారు. గతంలో ఎవరూ అందించనటువంటి సంక్షేమ పథకాలు అందరికీ అందించారన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్లు గ్రామాలలోని ప్రజల వద్దకు వెళ్లి తమకు కేటాయించిన 50 మంది కుటుంబాల వద్దకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో వారికి అందిన సంక్షేమ పథకాలు గురించి వివరించాలని, అదే విధంగా ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు గురించి వివరించి ఓటు అడగాలన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ఒంటరిగా సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక మతతత్వ పార్టీ అయిన బీజేపీ, జనసేన లాంటి పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు చేస్తున్న కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు. ఓబులవారిపల్లె మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఇటీవల ముక్కవారిపల్లె గ్రామంలో నిర్వహించడం జరిగిందని, ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఒకటో తేది తెల్లవారుజామునే అవ్వా, తాతలకు, వికలాంగులకు, వలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటివద్దకే పింఛన్ పంపిణీ చేశారని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణంగా పింఛన్లు మంజూరు చేసి టీడీపీ, జనసేన కార్యకర్తలకు సైతం సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. అయితే చంద్రబాబు నాయుడు, ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్‌లు కుతంత్రాలు చేసి నేడు అవ్వా, తాతలకు వాలంటీర్లు ద్వారా పింఛన్ పంపిణీ చేయకుండా చేశారని విమర్శించారు. ఈ విషయంపై చర్చ జరగాలని, పింఛన్‌కోసం ప్రస్తుతం అవ్వా తాతలు క్యూలైన్లలో నిలబడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు తీసుకువచ్చారని అన్నారు. అనంతరం ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తెలుగుదేశం పార్టీలో చేరి ఇన్‌చార్జిగా ఉన్న వ్యక్తి వచ్చే ఎన్నికలలో వైఎస్సార్ పార్టీ కార్యకర్తలను కొంటాం, ఏదైనా చేస్తాం అని ప్రగల్భాలు పలుకుతున్నారని, నిజమైన వైఎస్సార్ పార్టీ కార్యకర్తలను కొనే సత్తా వారికి ఉందా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఇందుకు బూత్ కమిటీలు తమ పరిధిలో కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు పంజం సుకుమార్ రెడ్డి, రైల్వేబోర్డు సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాన, సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్యలు మాట్లాడారు. ఐప్యాక్ టీమ్ విష్ణు వచ్చే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులు చేయాల్సిన విధి విధానాలు గురించి వివరించారు. అనంతరం మండలంలోని బూత్ కమిటీ సభ్యులకు సిద్ధం కిట్లను అందజేశారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, సర్పంచ్‌లు జరుగునారాయణ రెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, నరేంద్రరాజు, పోలిపాపిరెడ్డి, ఏ ఈశ్వరయ్య, మినుగు సుధాకర్, లౌడి గంగురాజు, సుంకేశుల ఇబ్రహీమ్, వైస్ ఎంపిపి-1 గూడూరు గౌరీశంకర్ రాజు,వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కా శ్రీకాంత్ రెడ్డి, కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంఎస్ఆర్, పున్నాటి రామసుబ్బారెడ్డి, టంగుటూరి శివారెడ్డి, ముక్కా వెంకటసుబ్బారెడ్డి, వడ్డి చెంగల్ రెడ్డి, ఎంపీటీసీలు వత్తలూరు రోహిణీ కుమార్ రెడ్డి, పైడి గిరినాయుడు, మృతాల విజయ్ కుమార్, రమేష్ రాజు, దుర్గా ప్రసాద్, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, వైఎస్సార్ పార్టీ నాయకులు అనీల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ మేడా విజయ్‌భాస్కర్, ఆకేపాటి అనిల్

నందలూరు(రాజంపేట): అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి... సీఎం జగన్ నాయకత్వాన్ని బలపరచండి.. అంటూ ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ నేత ఆకేపాటి అనీల్ కుమార్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని టంగుటూరు, టీవీపురం గ్రామ పంచాయతీలలో వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం చేసిన ఈ మంచి ఇలాగే కొనసాగాలంటే మీరు రెండుసార్లు బటన్‌లు నొక్కండి... ఒకటి ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డికోసం, రెండవది ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకోసమని అభ్యర్థించారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఫ్యాను గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మన జగనన్న ప్రతి ఒక సంక్షేమ పథకం మహిళల ఖాతాలలోనే వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి గడికోట వెంకటసుబ్బారెడ్డి, నందలూరు మండల పార్టీ మాజీ కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అన్నం నాగేంద్ర, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, ఎన్‌టీపల్లి సర్పంచ్ ప్రతినిధి గీతాల నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కలీం, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, లోకేశ్వరయ్య, మంచా మురహరి, గుజ్జల ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ అక్బర్ ఖాన్, చుక్క వెంకటేశ్వరయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ షావల్లి, నరేష్, సుబ్బరాజు, తిరుపాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయండి



కార్యకర్తలతో మాట్లాడుతున్న జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథ రెడ్డి

చిన్నమండెం : మదనపల్లెలో మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టే మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, జేసీఎస్ మండల కన్వీనర్ చుక్క అంజనప్ప పాల్గొన్నారు.

6న న్యాయ అవగాహన సదస్సు

సిద్ధవటం: మండలంలోని కొమ్మనాయునిపల్లి గ్రామంలో ఈనెల 6న న్యాయ అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు సిద్ధవటం కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీనివాసకళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆదేశాల మేరకు మోడల్ గ్రామ మైన కొమ్మనాయునిపల్లిలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

పాఠ్య ప్రణాళికతో మెరుగైన విద్యాబోధన



నిర్మాణాత్మక పాఠ్య ప్రణాళిక పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేస్తున్న ప్రిన్సిపాల్ దిలీప్

సంబేపల్లె : పాఠ్య ప్రణాళికలను ఉపయోగించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం ఆదర్శ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ విద్యా విధానంలో వస్తున్న నూతన విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులను ఉన్నతస్థాయికి నిలబెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అనంతరం సీబీఎస్‌సి పాఠశాలల కోసం తయారు చేసిన నిర్మాణాత్మక పాఠ్య ప్రణాళిక పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

-ఆర్వో మోహనరావు



ఓటు హక్కు అవగాహన సభలో మాట్లాడుతున్న ఆర్వో మోహనరావు

రాజంపేట: ఓటు వజ్రాయుధమని రాజంపేట రిటర్నింగ్ అధికారి మోహనరావు అన్నారు. సోమవారం అన్నమయ్య సభాభవనం (సబ్‌కలెక్టరేట్ క్యాంపస్)లో చిరువ్యాపారులకు, దినసరి కూలీలు, డ్వాక్రా మహిళలకు ఓటు హక్కుపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అంతకముందుగా ఓటు హక్కుపై చైతన్య ర్యాలీని ఆర్వో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి భారతదేశపౌరుడు ఓటరుగా నమోదు కావాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజంపేట తహసీల్దారు ఇన్నానాధన్, స్వీప్ నోడల్ ఆఫీసర్ శ్రీనువాసులు,రాజంపేట ఆర్ఐ రాజేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్

నందలూరు(రాజంపేట): కడప-చెన్నై ప్రధాన రహదారిలోని నందలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఏఎస్ఐ రాముడు, పోలీసులు మహేంద్ర, కేంద్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

రామసముద్రం: మండల కేంద్రంలో మంగళవారం లయన్స్‌క్లబ్ , లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి చైర్మన్ భాస్కర్‌నాయుడు తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కంటి వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు. రోగులకు కంటి పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్‌కార్డు తీసుకురావాలని ఆయన కోరారు.

నవోదయకు ఎంపిక

వాల్మీకిపురం: మండలంలోని చింతలవారిపల్లికి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని వి.లాస్య జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం లక్ష్మీపతి తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతూ నవోదయ పరీక్షలకు స్థానిక పాఠశాల హెచ్‌ఎంచే ప్రత్యేక శిక్షణ తీసుకొని నవోదయకు ఎంపికైంది. శిక్షణ ఇచ్చిన హెచ్‌ఎంకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

సర్వే పేరుతో ఓటర్లకు గాలం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి.సదుం పంచాయతీలో గత 10 ఏళ్ళ క్రితం వరకు అజ్ఞాతంలో ఉన్న ఓ వ్యక్తి నలుగురు అనుచరులను వెంట బెట్టుకుని గత రెండు రోజుల నుంచి సర్వే పేరుతో ఓటర్లకు గాలం వేస్తూ వారిని మభ్య పెడుతున్నాడు. కనీసం గత పంచాయతీ ఎన్నికల్లో కూడా సదరు వ్యక్తి ఎక్కడా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో ఈ సార్వత్రిక ఎన్నికల్లో జయచంద్రారెడ్డికి మద్దతు తెలుపుతూ ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నాడు. గ్రామాల్లోని ఇళ్ళ వద్దకు వెళ్ళి వారి నుంచి ఫోన్ నంబర్ తీసుకోవడం, మళ్ళీ ఓటర్ల మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నంబర్ తెలుసుకుని వెళ్లిపోతున్నాడు. శంఖారావం సర్వే అని కొందరికి , జయచంద్రారెడ్డికి మద్దతు తెలిపినట్లు సర్వే అని మరి కొందరు ఓటర్లకు గాలం వేస్తున్నాడని పలువురు పేర్కొంటున్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి సహకరిస్తే మీ బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుందని కూడా ఓటర్లకు ప్రలోభాలతో మభ్య పెడుతున్నట్లు సమాచారం.

తాగునీటి పొదుపుపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణమూర్తి

తంబళ్లపల్లె: వేసవి ఎద్దడి కారణంగా పల్లెల్లో ప్రజలకు తాగునీటి వినియోగం, పొదుపు అంశాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పల్లెల్లో తాగునీటి బోర్ల నుండి నీటిని వినియోగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఈఓ

తంబళ్లపల్లె: కోసువారిపల్లె పంచాయతీ వడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలను ఎంఈవో నాగ సుబ్బరాయుడు సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, రికార్డులను పరిశీలించి వారి అభ్యసన స్థాయిని గుర్తించేందుకు ప్రశ్నించారు. జవాబులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ మేరకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వడ్డించాలని సూచించారు.

శానిటరీ ప్యాడ్ బ్యాంక్ ఆవిష్కరణ



మాట్లాడుతున్న అధ్యాపకురాలు మోహన్‌వల్లి

మదనపల్లె సిటీ: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో సోమవారం హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్ బ్యాంక్‌ను అధ్యాపకులు మోహన్‌వల్లి ఆవిష్కరించారు. హెల్పింగ్‌మైండ్స్ 11వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సభ్యులు బషీర్, ముస్కాన్‌ల సహకారంతో శానిటరీ ప్యాడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్ధిక్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థినులకు అందరికి అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నమ్రత, జ్యోతి, విష్ణుప్రియ, సుబ్బరాయుడు, హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు కిరణ్, ఖాజా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాటికి అడుగడుగునా నీరాజనం

ఒంటిమిట్ట: రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. సోమవారం మండల పరిధిలోని రాచగుడిపల్లె, రాచపల్లి, సీతారామపురం, గొల్లపల్లి, నందానగర్ గ్రామాలలో ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఆంధ్రరాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు.



ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు–ఆకేపాటి

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలోగల ముస్లిం సోదరులకు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన అడుగు జాడల్లో ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ముస్లిం మైనార్టీలకు పార్టీ టికెట్లు ఇచ్చి వారిని ఉన్నతమైన స్థానంలో నిలిపిన ఘనత ఆయనదే అని కొనియాడారు. ముందుగా మండల కేంద్రంలోని జెండామాను వీధిలో ఉన్న మసీదులో ముస్లిం సోదరులతో కలిసి రోజా (ఉపవాసం) చెల్లించి ప్రార్థనలు చేసి సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు విందును వడ్డించారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, రాచగుడిపల్లి సర్పంచ్ కడప బాదుల్లా, కో–ఆప్షన్ మెంబర్ రఫీ, వైఎస్సార్ సిపి నాయకులు టి శేషారెడ్డి, నల్లగొండు సుబ్బారెడ్డి, మలేశ్వర్ రెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, టక్కోలు శివారెడ్డి, కడప భాష, గురు మోహన్ రాజు, మధుసూదన్ రెడ్డి, ముస్లిం సోదరులు షేక్ అజ్మతుల్లా, మస్తాన్, తాజూర్, సత్తార్, పీరుల్లా, డాక్టర్ జిలానీ, హమానుల్లా, మతగురువు ఖాజీ తదితరులు పాల్గొన్నారు.



ఆకేపాటికి విజయ తిలకం దిద్దుతున్న మహిళ



ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

టెన్త్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభం

రాయచోటి : పదవ తరగతి మూల్యాంకన కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో డైట్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ఈ మూల్యాంకన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం మొదటి రోజు కావడంతో మూల్యాంకన కార్యక్రమం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైంది. తొలి రోజున 656 మంది ఉపాధ్యాయులు ఈ మూల్యాంకన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 10 వేల పత్రాలను ప్రశాంత వాతావరణంలో మూల్యాంకనం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. జిల్లాకు లక్ష 74 వేల జవాబు పత్రాలు వచ్చాయన్నారు.

ఈ నెల 1వ తేదీ నుంచి 8వ తేదీలోపు మూల్యాంకన కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. మంగళవారం నుంచి ఈ కార్యక్రమం మరింత వేగంగా జరుగుతుందని చెప్పారు. మూల్యాంకనానికి కేటాయించిన గదులలో అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు డీఈఓ వివరించారు.

ఆటిజం మహమ్మారిపై అప్రమత్తత అవసరం

నేడు ప్రపంచ ఆటిజం అవగాహన దినం

కడప అర్బన్: సమాజాన్ని కలవరపెడుతున్న సమస్యల్లో ఆటిజం ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది పిల్లలు ఈ సమస్యతో సతమతమవుతున్నారు. చాపకిందనీరులా ప్రవహించి భావి పౌరుల జీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈ మహమ్మారి పట్ల అప్రమత్తత అవసరం.

– ఆటిజం అంటే మెదడులో నాడీ వ్యవస్థలో లోపం వలన ఏర్పడే మానసిక స్థితి. ఈ ఆటిజం అనేది జీవితాంతం కనిపించే విభిన్నమైన మానసిక స్థితి. ఆటిజానికి గురైన వారిలో మెదడులోని సమాచారాన్ని క్రమబద్ధీకరించే వ్యవస్థ పనితీరు సరైన నియంత్రణ లేకపోవడం వలన, సామాజిక, భాషా నైపుణ్యాల ప్రదర్శనలో సాధారణ పిల్లల కన్నా వెనుకబడి వుంటారు.

– ఆటిజం రావడానికి మెదడులో లోపాలుండటం, నాడీ వ్యవస్థ సరిగా ఎదగకపోవడం వలన తలెత్తే సమస్య. ఇలాంటి పిల్లలలో బుద్ధి మాంద్యంతో పాటు ఫిట్స్, ఇతరత్రా వ్యాధులు కూడా కనపడుతుంటాయి. మెదడు ఎదుగుదలకు తోడ్పడే కొన్ని జన్యువులు, క్రోమోజోములు కూడా ఆటిజంకు దోహదపడతాయి.

– ఆటిజం పుట్టుకతో వచ్చే సమస్యే అయినా, కొంతమంది పిల్లల్లో మూడేళ్లదాకా గుర్తించలేకపోవచ్చు. పిల్లల్లో కనిపించే ఈ వ్యాధి లక్షణాల్లో ప్రధానంగా భావవ్యక్తీకరణ, ఏకాగ్రతా పరమైన విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కోవడం ఎక్కువగా కనిపిస్తుంది. వీరిలో దాదాపు 40 శాతం మందికి అసలు మాటలే రాకపోవచ్చు. తోటి పిల్లలతో స్నేహం చేయలేకపోవడం, ఎదుటి వారి భావోద్వేగాలను అర్థం చేసుకోలేక పోవడం, ఎవరితోనూ తమ భావోద్వేగాలను పంచుకోలేకపోవడం, మనోభావాలు ఊహించని విధంగా వ్యక్త పరుస్తుంటారు.

– ఆటిజం లక్షణాల ఆధారంగా ఒకే తీరులో, ఒకే తీవ్రతతో వుండదు. డాక్టర్స్.. ఆటిజం రేటింగ్ స్కేల్స్ ఆధారంగా పిల్లల ప్రవర్తన, లక్షణాలను గుర్తించి, అవసరమైన ఐక్యూ పరీక్షలు చేస్తారు.

సరైన సమయంలోనే వైద్యసేవలందించాలి....

ఆటిజం సమస్య అమ్మాయిలకంటే అబ్బాయిల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ఈ సమస్య వున్న చిన్నారులలో ప్రవర్తనా లోపాలను సరిదిద్ది, దాదాపు సాధరణ స్థితికి తెచ్చేందుకు అవసరమైన శిక్షణను కొన్ని స్వచ్ఛంద సంస్థలు థెరఫిస్ట్, సైకాలజిస్ట్‌లు అందిస్తున్నారు. వారి సేవలను ఉపయోగించుకోవాలి.

– డాక్టర్ కె. రత్నమ్మ, చైల్డ్ సైకాలజిస్ట్, జిల్లా సత్వర ఉపశమన విభాగం, రిమ్స్

రంజాన్‌లో తాఖ్ రాత్రులు అత్యంత పవిత్రం

– ప్రారంభమైన ప్రత్యేక ప్రార్థనలు

కడప కల్చరల్ : పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత ముఖ్యమైనవిగా, అధిక పుణ్యాన్ని ఇచ్చే తాఖ్ రాత్‌లు ప్రారంభమయ్యాయి. ఇందుకు కడప నగరంలోని పలు మసీదులలో నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా మొదటితాఖ్ రాత్ సందర్భంగా దాదాపు అన్ని మసీదుల్లోనూ, ఇళ్లలో సైతం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి 11.30 గంటలకు ప్రారంభమైన ఈ ప్రార్థనలు తెల్లవారు సెహరీ వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా కొందరు మత గురువులు అల్లాహ్ సందేశాన్ని అందజేశారు. అలాగే పవిత్ర రంజాన్ మాసం విశిష్టత, మహా ప్రవక్త గుణగణాలను తెలియజేశారు. మహా ప్రవక్త మహమ్మద్ (సా.అ.వ) సూచనలు, మానవుడు అనుసరించాల్సిన విధానాన్ని వివరించారు. వీటితోపాటు పవిత్ర ఖురాన్ పఠనంతోపాటు సామూహికంగా జిక్ర్‌ను చేయించారు. అర్ధరాత్రి 2.00 గంటల తర్వాత తహజూద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాపాలను క్షమించాలని ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను మనసారా ప్రార్థించారు. అనంతరం హాజరైన భక్తులకు ఆయా మసీదుల నిర్వాహకులు ఆ ప్రాంగణంలోనే సెహరి సౌకర్యం కల్పించారు. ఇదిలా ఉండగా ఈ తాఖ్‌రాత్‌లను ఈనెల 2, 4, 6, 8 తేదీల్లో నిర్వహించనున్నారు. ఆయా రోజుల్లో కూడా ఇతర ప్రాంతాల నుంచి విచ్చేసిన ఆధ్యాత్మిక వేత్తల ప్రసంగాలు ఉంటాయి.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన నరసాపురం గ్రామస్తులు



నరసాపురంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్

రామసముద్రం: రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన దాదాపు 100 మంది టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయి తిప్పారెడ్డి ల సమక్షంలో నరసాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు సిపి రమణ, తిమ్మ య్య, సుబ్బిరెడ్డి, నారాయణ, చెంగప్ప, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పార్టీ అన్ని విధాల కార్యకర్తలకు అండగా ఉంటుందని , పార్టీకి కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మిమ్మల్ని పార్టీలోకి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.

క్రీడా రంగం అభివృద్ధికి సదుపాయాలు

పులివెందుల రూరల్ : పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో క్రీడారంగం అభివృద్ధికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం జేఎన్టీయూ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలపై ప్రోత్సాహం పెంపొందించే విధంగా అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్య, ఆరోగ్యం, వృత్తిపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరేందుకు చదువుతో పాటు ఆట, పాటలు కూడా ఉపయోగపడుతాయన్నారు. ప్రతి మనిషిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందన్నారు. ఆ ప్రతిభకు కృషి తోడైతే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. అనుకున్న లక్ష్యాలను నెరవేర్చేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా పట్టుదల, కార్యసిద్ధి మెరుగుపడి ఒత్తిడిని జయించవచ్చన్నారు. ఎందరో క్రీడాకారులు సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహకారం లేని రోజుల్లో దేశప్రతిష్టను నిలబెట్టారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ నుంచి పుట్టిందే సాంకేతికత

మదనపల్లి : వందేళ్ల క్రితమే సైన్స్ నుంచి సాంకేతికత (ఇంజినీరింగ్) పుట్టిందని కల్పగం అటామిక్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధి డాక్టర్ జాన్ ఫిలిప్ పేర్కొన్నారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మదనపల్లి శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు వర్క్ షాప్ ప్రారంభించారు. దేశంలోని మూడు సైన్స్ అకాడమీలు సంయుక్తంగా నిర్వహించే వర్క్ షాప్ సాధారణంగా ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో జరుగుతుందని, కానీ ఈసారి ఎంపికల్లో రాష్ట్రంలోనే తొలిసారిగా నాక్ ఏ ప్లస్ గుర్తింపు కలిగిన శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు దక్కడం గమనార్హం అన్నారు. సైన్స్ లో మూలకాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, వాటి ఉపయోగాలు, ఫలితాలు గురించి వివరించారు. చెన్నై లోని శివ నాడార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్.పి. రాజేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు చాలా చురుగ్గా ఉంటారని, సైన్స్ పట్ల అవగాహన పెంచుకుంటారన్నారు. వర్క్‌షాప్‌లో ఉన్నత విద్యాశాఖ ఆర్జేడి పి. బాబు, ఎస్వీయూ ప్రొఫెసర్లు విజయభాస్కరరావు, దేవ ప్రసాద్ రాజు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. వర్క్ షాప్‌కు కన్వీనర్ గా జయశంకర్ వ్యవహరించగా కరస్పాండెంట్ ఆర్ గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రామాంజులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్పగం అటామిక్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధి డాక్టర్ జాన్ ఫిలిఫ్

నేటి నుంచి గంగ జాతర

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో మంగళ, బుధవారం నల్ల గంగమ్మ గంగ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వైభవంగా జరిగే ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ధార్మిక చింతన పెంచేందుకు కృషి

కడప కల్చరల్ : ప్రజల్లో ధార్మిక చింతనను పెంచేందుకు కృషి చేస్తామని కడప కథోలిక మేత్రాసన వికర్ జనరల్ రెవరెండ్ ఫాదర్ బాలరాజు అన్నారు. మేత్రాసన నూతన వీజీగా నియమితులైన ఫాదర్ బాలరాజును సోమవారం పలువురు విశ్వాసులు, క్రైస్తవ ప్రముఖులు కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీఎస్ఎస్ఎస్ కార్యాలయంలో గౌరవ పూర్వకంగా ఆయనను శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ కలసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ కార్యదర్శి అయ్యరి మునెయ్య, ఏలూరి ప్రభుదాస్ పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

– కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్

కడప అర్బన్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం కడప నగరంలోని వన్‌టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో కందిపాలెం, ఎర్రముక్కపల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ మార్గ్ ప్రధాన రహదారుల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు కవాతును నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కడప వన్‌టౌన్ సీఐ సి. భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా జ్యోతి ఉత్సవాలు

కడప కల్చరల్ : ఎర్రముక్కపల్లిలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద నుంచి భక్తులు ఊరేగింపుగా బిందు సేవకు తరలి వచ్చారు. పూసలవీధిలోని బోరు వద్ద నుంచి నీటి బిందెలతో భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కల్యా సుధాకర్ అమ్మవారి ఉత్సవాల జ్యోతిని వెలిగించారు. మరో జ్యోతిని కొరముట్ల సుబ్బరాయుడు వెలిగించారు. మొత్తం 16 జ్యోతులతో మేళతాళాల మధ్య బాణాసంచా సందడితో స్థానిక వీధుల్లో ఊరేగింపు భక్తజనరంజకంగా సాగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సీఎం సభకు భారీగా తరలిరండి

పెద్దతిప్పసముద్రం: నియోజకవర్గంలోని పలు మండలాల మీదుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించే బస్సు యాత్రను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ రియాసత్ అలీఖాన్ స్వగృహంలో మండలంలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళవారం ములకలచెరువు నుంచి సీఎం రోడ్డు మార్గంలో పర్యటిస్తూ మదనపల్లిలో జరిగే మేము సిద్ధం సభకు హాజరవుతారన్నారు. భారీ జన సమీకరణతో సీఎం యాత్రను విజయవంతం చేయాలన్నారు.



పీటీఎంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

సంక్షేమ సారథి సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

కలకడ : సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరొక్కమారు ఆశీర్వదించాలని వాల్మీకిపురం మాజీ జెడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కె.దొడ్డిపల్లె పంచాయతీ గోపాలపురం, రాతిగుంటపల్లె పంచాయతీ రాతిగుంటపల్లె, శ్రీనివాసపురం, బిసికాలనీ, దిగువబట్టావారిపల్లె, నడింబట్టావారిపల్లె తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీగా పివిమిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి , సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, కుమార్‌రెడ్డి, రెడ్డెప్పనాయుడు, ప్రదీప్‌రెడ్డి, కెఎస్ మస్తాన్, చిన్నరెడ్డెప్ప, వెంకటేశ్వరరావు, అంజన్‌కుమార్, చలమయ్యగౌడ్, వెంకట్రమణరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.



గోపాలపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చింతల శివానందరెడ్డి, తదితరులు

'బాబుకు అవ్వాతాతల ఉసురు తగులుతుంది'

కురబలకోట: చంద్రబాబుకు అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు ఉసురు తగులుతుందని కురబలకోట ఎంపీపీ బి. దస్తగిరి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వారు అంగళ్లులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తారీఖున తెల్లవారకముందే తలుపు తట్టి వలంటీర్లు పింఛన్లు ఇచ్చేవారన్నారు. అలాంటిది ఎన్నికల పేరుతో వలంటీర్లను విధులకు దూరం పెట్టారన్నారు. ఇది ముమ్మాటికీ టీడీపీ కుట్రేనన్నారు. సచివాలయాల వద్దకు వెళ్లి తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అసలే వేసవి కాలం దివ్యాంగులు, వయో వృద్ధులకు ఇది వ్యయ ప్రయాసలతో కూడుకున్నదన్నారు. మూడు నెలల పాటు పాత పద్ధతిలో పింఛన్లు పంపిణీ చేయాల్సి రావడం ఇబ్బందేనన్నారు. చంద్రబాబును నమ్మితే ప్రజలకు కష్టాలేనన్నారు. ఆలోచించి జగన్‌కు అండగా ప్రజలు నిలవాలన్నారు. అదే విధంగా మంగళవారం జరిగే మేమంతా సిద్ధం జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ ఆర్కే కష్టారెడ్డి, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, ఫజరుల్లా, ఎంపీటీసీ ఆనందరెడ్డి, ఈశ్వర్, గోపాల కష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, జకిర్యా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మనిషికి దైవమిచ్చిన వరం రోజా

– హజరత్ సయ్యద్‌షా అహ్మద్‌పీర్ షహమీరి

కడప కల్చరల్ : ఈ లోకాన్ని సృష్టించిన దేవుడు.. మనిషి నియంత్రణ కోల్పోయే ప్రమాదం నుంచి రక్షించాలని ప్రతి సంవత్సరం ప్రత్యేకించి ఒక నెల పాటు మనిషిని సంస్కరించేందుకు రంజాన్ మాసాన్ని సృష్టించి కఠిన పరీక్ష పెడతారు. నిజానికి అది పేరుకు మాత్రమే పరీక్ష, కానీ ఫలితం మాత్రం మానవుడికి దేవుడిచ్చిన వరమేనని చెప్పవచ్చని కడప నగరానికి చెందిన ఖాన్‌ఖాయే షహమీరియా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా అహ్మద్‌పీర్ షహమీరి సాహెబ్ పేర్కొంటున్నారు. రంజాన్ మాసం కొనసాగుతున్న సందర్భంగా ఆయన ఈ మాసంలో ప్రముఖమైనదిగా భావించే రోజా (ఉపవాసం) గురించి వివరించారు.

– ఆరోగ్యవంతులైన ప్రతి ముస్లిం పవిత్ర రంజాన్ మాసంలో రోజా విధిగా ఆచరించాలి. దేవుడు ఈ లోకానికి మార్గదర్శనం చేస్తూ అందించిన దివ్య ఖురాన్‌లో మనిషి మహోన్నతుడిగా మారేందుకు ఎన్నో విధానాలు సూచించారు. రోజా అందులో ప్రముఖమైనది, పవిత్రమైనది. సంవత్సరంలో కనీసం ఒక నెల విధిగా ఉపవాస దీక్షలు పాటించాలని దైవం ఆజ్ఞాపించారు. ఈ ఉపవాస దీక్షలు పలు పేర్లతో ఇతర మతాలలో కూడా నిర్వహిస్తారు. దీన్నే పర్షియన్ భాషలో రోజా అంటారు.

ధర్మ మార్గంలో.. రోజా ద్వారా మనిషికి ఎంతో మేలు కలుగుతుంది. మనిషి చెడు మార్గంలో వెళ్లడాన్ని నిరోధిస్తుంది. కనీసం కళ్లతోగానీ, నోటితోగానీ, చేతులు, కాళ్లతోగానీ చెడు మార్గం పట్టకూడదని రోజా నియమాలు బోధిస్తాయి. భౌతిక పరమైన ఆకర్షణలేగాక కనీసం మానసికంగా కూడా తప్పుడు ఆలోచన చేయకూడదన్న నియమం ఉంది. మనిషి ఈ మాసమంతా తనకు అత్యవసరమైన ఆహార పానీయాలు వదిలి కనీసం ఉమ్మి కూడా మింగకుండా పరమ నిష్ఠతో ఉంటాడు. నిరంతరం దైవ ప్రార్థనలో ఉంటూ ప్రాపంచిక విషయాలకు దూరంగా ఉంటాడు.

ఆరోగ్యపరంగా...

రోజాల వల్ల మనిషికి శరీరంతోపాటు మనసుపై కూడా అదుపు లభిస్తుంది. ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండడం, అనంతరం ఉపవాస దీక్ష విరమించడం, ఆ తర్వాత మళ్లీ భోజనం స్వీకరించడం, చెడు ఆలోచనలను దరి చేరనీయకపోవడం, అటు శారీరకంగా, ఇటు మానసికంగా మనిషిని అదుపులో ఉంచుతాయి. ఉపవాస సంకల్పంతో ఉషోదయానికి ముందు తీసుకునే ఆహారాన్ని సెహరి అంటారు. కడుపునింపే స్థాయి ఆహారం లభించకపోయినా కనీసం మంచినీళ్లు తాగి అయినా సెహరి నియమాన్ని పాటించడం మంచిది. సూర్యాస్తమయం తర్వాత వెంటనే ఉపవాస దీక్ష విరమించడాన్ని ఇఫ్తార్ అంటారు.

వ్యక్తి అరెస్ట్

కడప అర్బన్: కడప నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న యూసఫ్ అనే వ్యక్తిని సీఐ సీ. భాస్కర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి సోమవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 40 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

చిన్నచౌక్ పరిధిలో... కడప నగర శివార్లలోని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బైపాస్‌లో ఆర్సీ సమీపంలో వరదరాజులు అనే వ్యక్తి అక్రమంగా బీర్ బాటిళ్లను తరలిస్తుండగా సీఐ నరసింహారెడ్డి తమ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 19 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

ఆకేపాటికి అడుగడుగునా నీరాజనం

ఒంటిమిట్ట: రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు. సోమవారం మండల పరిధిలోని రాచగుడిపల్లె, రాచపల్లి, సీతారామపురం, గొల్లపల్లి, నందానగర్ గ్రామాలలో ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఆంధ్రరాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు–ఆకేపాటి

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలోగల ముస్లిం సోదరులకు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన అడుగు జాడల్లో ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ముస్లిం మైనార్టీలకు పార్టీ టికెట్లు ఇచ్చి వారిని ఉన్నతమైన స్థానంలో నిలిపిన ఘనత ఆయనదే అని కొనియాడారు. ముందుగా మండల కేంద్రంలోని జెండామాను వీధిలో ఉన్న మసీదులో ముస్లిం సోదరులతో కలిసి రోజా (ఉపవాసం) చెల్లించి ప్రార్థనలు చేసి సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు విందును వడ్డించారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, రాచగుడిపల్లి సర్పంచ్ కడప బాదుల్లా, కో–ఆప్షన్ మెంబర్ రఫీ, వైఎస్సార్ సిపి నాయకులు టి శేషారెడ్డి, నల్లగొండు సుబ్బారెడ్డి, మలేశ్వర్ రెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, టక్కోలు శివారెడ్డి, కడప భాష, గురు మోహన్ రాజు, మధుసూదన్ రెడ్డి, ముస్లిం సోదరులు షేక్ అజ్మతుల్లా, మస్తాన్, తాజూర్, సత్తార్, పీరుల్లా, డాక్టర్ జిలానీ, హమానుల్లా, మతగురువు ఖాజీ తదితరులు పాల్గొన్నారు.


ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి


ఆకేపాటికి విజయ తిలకం దిద్దుతున్న మహిళ


ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

టెన్త్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభం

రాయచోటి : పదవ తరగతి మూల్యాంకన కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో డైట్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ఈ మూల్యాంకన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం మొదటి రోజు కావడంతో మూల్యాంకన కార్యక్రమం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైంది. తొలి రోజున 656 మంది ఉపాధ్యాయులు ఈ మూల్యాంకన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 10 వేల పత్రాలను ప్రశాంత వాతావరణంలో మూల్యాంకనం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. జిల్లాకు లక్ష 74 వేల జవాబు పత్రాలు వచ్చాయన్నారు.

ఈ నెల 1వ తేదీ నుంచి 8వ తేదీలోపు మూల్యాంకన కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. మంగళవారం నుంచి ఈ కార్యక్రమం మరింత వేగంగా జరుగుతుందని చెప్పారు. మూల్యాంకనానికి కేటాయించిన గదులలో అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు డీఈఓ వివరించారు.

క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

రామసముద్రం: మండల కేంద్రంలో మంగళవారం లయన్స్‌క్లబ్ , లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి చైర్మన్ భాస్కర్‌నాయుడు తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కంటి వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు. రోగులకు కంటి పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్‌కార్డు తీసుకురావాలని ఆయన కోరారు.

నవోదయకు ఎంపిక

వాల్మీకిపురం: మండలంలోని చింతలవారిపల్లికి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని వి.లాస్య జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం లక్ష్మీపతి తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతూ నవోదయ పరీక్షలకు స్థానిక పాఠశాల హెచ్‌ఎంచే ప్రత్యేక శిక్షణ తీసుకొని నవోదయకు ఎంపికైంది. శిక్షణ ఇచ్చిన హెచ్‌ఎంకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

సర్వే పేరుతో ఓటర్లకు గాలం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి.సదుం పంచాయతీలో గత 10 ఏళ్ళ క్రితం వరకు అజ్ఞాతంలో ఉన్న ఓ వ్యక్తి నలుగురు అనుచరులను వెంట బెట్టుకుని గత రెండు రోజుల నుంచి సర్వే పేరుతో ఓటర్లకు గాలం వేస్తూ వారిని మభ్య పెడుతున్నాడు. కనీసం గత పంచాయతీ ఎన్నికల్లో కూడా సదరు వ్యక్తి ఎక్కడా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో ఈ సార్వత్రిక ఎన్నికల్లో జయచంద్రారెడ్డికి మద్దతు తెలుపుతూ ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నాడు. గ్రామాల్లోని ఇళ్ళ వద్దకు వెళ్ళి వారి నుంచి ఫోన్ నంబర్ తీసుకోవడం, మళ్ళీ ఓటర్ల మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నంబర్ తెలుసుకుని వెళ్లిపోతున్నాడు. శంఖారావం సర్వే అని కొందరికి , జయచంద్రారెడ్డికి మద్దతు తెలిపినట్లు సర్వే అని మరి కొందరు ఓటర్లకు గాలం వేస్తున్నాడని పలువురు పేర్కొంటున్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి సహకరిస్తే మీ బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుందని కూడా ఓటర్లకు ప్రలోభాలతో మభ్య పెడుతున్నట్లు సమాచారం.

తాగునీటి పొదుపుపై అవగాహన


మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణమూర్తి

తంబళ్లపల్లె: వేసవి ఎద్దడి కారణంగా పల్లెల్లో ప్రజలకు తాగునీటి వినియోగం, పొదుపు అంశాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పల్లెల్లో తాగునీటి బోర్ల నుండి నీటిని వినియోగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ


విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఈఓ

తంబళ్లపల్లె: కోసువారిపల్లె పంచాయతీ వడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలను ఎంఈవో నాగ సుబ్బరాయుడు సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, రికార్డులను పరిశీలించి వారి అభ్యసన స్థాయిని గుర్తించేందుకు ప్రశ్నించారు. జవాబులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ మేరకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వడ్డించాలని సూచించారు.

శానిటరీ ప్యాడ్ బ్యాంక్ ఆవిష్కరణ


మాట్లాడుతున్న అధ్యాపకురాలు మోహన్‌వల్లి

మదనపల్లె సిటీ: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో సోమవారం హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్ బ్యాంక్‌ను అధ్యాపకులు మోహన్‌వల్లి ఆవిష్కరించారు. హెల్పింగ్‌మైండ్స్ 11వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సభ్యులు బషీర్, ముస్కాన్‌ల సహకారంతో శానిటరీ ప్యాడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్దిక్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థినులకు అందరికి అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నమ్రత, జ్యోతి, విష్ణుప్రియ, సుబ్బరాయుడు, హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు కిరణ్, ఖాజా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటిజం మహమ్మారిపై అప్రమత్తత అవసరం

నేడు ప్రపంచ ఆటిజం అవగాహన దినం

కడప అర్బన్: సమాజాన్ని కలవరపెడుతున్న సమస్యల్లో ఆటిజం ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది పిల్లలు ఈ సమస్యతో సతమతమవుతున్నారు. చాపకిందనీరులా ప్రవహించి భావి పౌరుల జీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈ మహమ్మారి పట్ల అప్రమత్తత అవసరం.

– ఆటిజం అంటే మెదడులో నాడీ వ్యవస్థలో లోపం వలన ఏర్పడే మానసిక స్థితి. ఈ ఆటిజం అనేది జీవితాంతం కనిపించే విభిన్నమైన మానసిక స్థితి. ఆటిజానికి గురైన వారిలో మెదడులోని సమాచారాన్ని క్రమబద్ధీకరించే వ్యవస్థ పనితీరు సరైన నియంత్రణ లేకపోవడం వలన, సామాజిక, భాషా నైపుణ్యాల ప్రదర్శనలో సాధారణ పిల్లల కన్నా వెనుకబడి వుంటారు.

– ఆటిజం రావడానికి మెదడులో లోపాలుండటం, నాడీ వ్యవస్థ సరిగా ఎదగకపోవడం వలన తలెత్తే సమస్య. ఇలాంటి పిల్లలలో బుద్ధి మాంద్యంతో పాటు ఫిట్స్, ఇతరత్రా వ్యాధులు కూడా కనపడుతుంటాయి. మెదడు ఎదుగుదలకు తోడ్పడే కొన్ని జన్యువులు, క్రోమోజోములు కూడా ఆటిజంకు దోహదపడతాయి.

– ఆటిజం పుట్టుకతో వచ్చే సమస్యే అయినా, కొంతమంది పిల్లల్లో మూడేళ్లదాకా గుర్తించలేకపోవచ్చు. పిల్లల్లో కనిపించే ఈ వ్యాధి లక్షణాల్లో ప్రధానంగా భావవ్యక్తీకరణ, ఏకాగ్రతా పరమైన విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కోవడం ఎక్కువగా కనిపిస్తుంది. వీరిలో దాదాపు 40 శాతం మందికి అసలు మాటలే రాకపోవచ్చు. తోటి పిల్లలతో స్నేహం చేయలేకపోవడం, ఎదుటి వారి భావోద్వేగాలను అర్థం చేసుకోలేక పోవడం, ఎవరితోనూ తమ భావోద్వేగాలను పంచుకోలేకపోవడం, మనోభావాలు ఊహించని విధంగా వ్యక్త పరుస్తుంటారు.

– ఆటిజం లక్షణాల ఆధారంగా ఒకే తీరులో, ఒకే తీవ్రతతో వుండదు. డాక్టర్స్.. ఆటిజం రేటింగ్ స్కేల్స్ ఆధారంగా పిల్లల ప్రవర్తన, లక్షణాలను గుర్తించి, అవసరమైన ఐక్యూ పరీక్షలు చేస్తారు.

సరైన సమయంలోనే వైద్యసేవలందించాలి....

ఆటిజం సమస్య అమ్మాయిలకంటే అబ్బాయిల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ఈ సమస్య వున్న చిన్నారులలో ప్రవర్తనా లోపాలను సరిదిద్ది, దాదాపు సాధరణ స్థితికి తెచ్చేందుకు అవసరమైన శిక్షణను కొన్ని స్వచ్ఛంద సంస్థలు థెరపిస్ట్, సైకాలజిస్ట్‌లు అందిస్తున్నారు. వారి సేవలను ఉపయోగించుకోవాలి.

– డాక్టర్ కె. రత్నమ్మ, చైల్డ్ సైకాలజిస్ట్, జిల్లా సత్వర ఉపశమన విభాగం, రిమ్స్

రంజాన్‌లో తాఖ్ రాత్రులు అత్యంత పవిత్రం

– ప్రారంభమైన ప్రత్యేక ప్రార్థనలు

కడప కల్చరల్ : పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత ముఖ్యమైనవిగా, అధిక పుణ్యాన్ని ఇచ్చే తాఖ్ రాత్‌లు ప్రారంభమయ్యాయి. ఇందుకు కడప నగరంలోని పలు మసీదులలో నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా మొదటితాఖ్ రాత్ సందర్భంగా దాదాపు అన్ని మసీదుల్లోనూ, ఇళ్లలో సైతం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి 11.30 గంటలకు ప్రారంభమైన ఈ ప్రార్థనలు తెల్లవారు సెహరీ వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా కొందరు మత గురువులు అల్లాహ్ సందేశాన్ని అందజేశారు. అలాగే పవిత్ర రంజాన్ మాసం విశిష్టత, మహా ప్రవక్త గుణగణాలను తెలియజేశారు. మహా ప్రవక్త మహమ్మద్ (సొ.అ.వ) సూచనలు, మానవుడు అనుసరించాల్సిన విధానాన్ని వివరించారు. వీటితోపాటు పవిత్ర ఖురాన్ పఠనంతోపాటు సామూహికంగా జిక్రను చేయించారు. అర్ధరాత్రి 2.00 గంటల తర్వాత తహజ్జుద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాపాలను క్షమించాలని ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను మనసారా ప్రార్థించారు. అనంతరం హాజరైన భక్తులకు ఆయా మసీదుల నిర్వాహకులు ఆ ప్రాంగణంలోనే సెహరి సౌకర్యం కల్పించారు. ఇదిలా ఉండగా ఈ తాఖ్‌రాత్‌లను ఈనెల 2, 4, 6, 8 తేదీల్లో నిర్వహించనున్నారు. ఆయా రోజుల్లో కూడా ఇతర ప్రాంతాల నుంచి విచ్చేసిన ఆధ్యాత్మిక వేత్తల ప్రసంగాలు ఉంటాయి.

క్రీడా రంగం అభివృద్ధికి సదుపాయాలు

పులివెందుల రూరల్ : పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో క్రీడారంగం అభివృద్ధికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం జేఎన్టీయూ వైస్ చాన్సలర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలపై ప్రోత్సాహం పెంపొందించే విధంగా అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్య, ఆరోగ్యం, వృత్తిపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరేందుకు చదువుతో పాటు ఆట, పాటలు కూడా ఉపయోగపడుతాయన్నారు. ప్రతి మనిషిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందన్నారు. ఆ ప్రతిభకు కృషి తోడైతే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. అనుకున్న లక్ష్యాలను నెరవేర్చేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా పట్టుదల, కార్యసిద్ధి మెరుగుపడి ఒత్తిడిని జయించవచ్చన్నారు. ఎందరో క్రీడాకారులు సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహకారం లేని రోజుల్లో దేశప్రతిష్టను నిలబెట్టారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన నరసాపురం గ్రామస్తులు


నరసాపురంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్

రామసముద్రం: రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన దాదాపు 100 మంది టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయి తిప్పారెడ్డి ల సమక్షంలో నరసాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు సిపి రమణ, తిమ్మ య్య, సుబ్బిరెడ్డి, నారాయణ, చెంగప్ప, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పార్టీ అన్ని విధాల కార్యకర్తలకు అండగా ఉంటుందని , పార్టీకి కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మిమ్మల్ని పార్టీలోకి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.

సైన్స్ నుంచి పుట్టిందే సాంకేతికత


మాట్లాడుతున్న కల్పగం అటామిక్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధి డాక్టర్ జాన్ ఫిలిఫ్

మదనపల్లె : వందేళ్ల క్రితమే సైన్స్ నుంచి సాంకేతికత (ఇంజినీరింగ్) పుట్టిందని కల్పగం అటామిక్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధి డాక్టర్ జాన్ ఫిలిప్ పేర్కొన్నారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మదనపల్లి శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు వర్క్ షాప్ ప్రారంభించారు. దేశంలోని మూడు సైన్స్ అకాడమీలు సంయుక్తంగా నిర్వహించే వర్క్ షాప్ సాధారణంగా ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో జరుగుతుందని, కానీ ఈసారి ఎంపికల్లో రాష్ట్రంలోనే తొలిసారిగా నాక్ ఏ ప్లస్ గుర్తింపు కలిగిన శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు దక్కడం గమనార్హం అన్నారు. సైన్స్ లో మూలకాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, వాటి ఉపయోగాలు, ఫలితాలు గురించి వివరించారు. చెన్నై లోని శివ నాడార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.పి. రాజేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు చాలా చురుగ్గా ఉంటారని, సైన్స్ పట్ల అవగాహన పెంచుకుంటారన్నారు. వర్క్‌షాప్‌లో ఉన్నత విద్యాశాఖ ఆర్జేడి పి. బాబు, ఎస్వీయూ ప్రొఫెసర్లు విజయభాస్కరరావు, దేవ ప్రసాద్ రాజు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. వర్క్ షాప్‌కు కన్వీనర్ గా జయశంకర్ వ్యవహరించగా కరస్పాండెంట్ ఆర్ గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రామాంజులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి గంగ జాతర

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో మంగళ, బుధవారం నల్ల గంగమ్మ గంగ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వైభవంగా జరిగే ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ధార్మిక చింతన పెంచేందుకు కృషి

కడప కల్చరల్ : ప్రజల్లో ధార్మిక చింతనను పెంచేందుకు కృషి చేస్తామని కడప కథోలిక మేత్రాసన వికర్ జనరల్ రెవరెండ్ ఫాదర్ బాలరాజు అన్నారు. మేత్రాసన నూతన వీజీగా నియమితులైన ఫాదర్ బాలరాజును సోమవారం పలువురు విశ్వాసులు, క్రైస్తవ ప్రముఖులు కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీఎస్ఎస్ఎస్ కార్యాలయంలో గౌరవ పూర్వకంగా ఆయనను శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ కలసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ కార్యదర్శి అయ్యారి మునెయ్య, ఏలూరి ప్రభుదాస్ పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా తరలిరండి


పీటీఎంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం: నియోజకవర్గంలోని పలు మండలాల మీదుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించే బస్సు యాత్రను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ రియాసత్ అలీఖాన్ స్వగృహంలో మండలంలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళవారం ములకలచెరువు నుంచి సీఎం రోడ్డు మార్గంలో పర్యటిస్తూ మదనపల్లిలో జరిగే మేము సిద్ధం సభకు హాజరవుతారన్నారు. భారీ జన సమీకరణతో సీఎం యాత్రను విజయవంతం చేయాలన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్‌ను ఆశీర్వదించండి


గోపాలపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చింతల శివానందరెడ్డి, తదితరులు

కలకడ : సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరొక్కమారు ఆశీర్వదించాలని వాల్మీకిపురం మాజీ జెడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కె.దొడ్డిపల్లె పంచాయతీ గోపాలపురం, రాతిగుంటపల్లె పంచాయతీ రాతిగుంటపల్లె, శ్రీనివాసపురం, బీసికాలనీ, దిగువబట్టావారిపల్లె, నడింబట్టావారిపల్లె తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీగా పివిమిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి , సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, కుమార్‌రెడ్డి, రెడ్డెప్పనాయుడు, ప్రదీప్‌రెడ్డి, కెఎస్ మస్తాన్, చిన్నరెడ్డెప్ప, వెంకటేశ్వరరావు, అంజన్‌కుమార్, చలమయ్యగౌడ్, వెంకట్రమణరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

– కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్

కడప అర్బన్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం కడప నగరంలోని వన్‌టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో కందిపాలెం, ఎర్రముక్కపల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ మార్గ్ ప్రధాన రహదారుల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు కవాతును నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కడప వన్‌టౌన్ సీఐ సి. భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

‘బాబుకు అవ్వాతాతల ఉసురు తగులుతుంది’


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కురబలకోట: చంద్రబాబుకు అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు ఉసురు తగులుతుందని కురబలకోట ఎంపీపీ బి. దస్తగిరి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వారు అంగళ్లులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తారీఖున తెల్లవారకముందే తలుపు తట్టి వలంటీర్లు పింఛన్లు ఇచ్చేవారన్నారు. అలాంటిది ఎన్నికల పేరుతో వలంటీర్లను విధులకు దూరం పెట్టారన్నారు. ఇది ముమ్మాటికీ టీడీపీ కుట్రేనన్నారు. సచివాలయాల వద్దకు వెళ్లి తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అసలే వేసవి కాలం దివ్యాంగులు, వయో వృద్ధులకు ఇది వ్యయ ప్రయాసలతో కూడుకున్నదన్నారు. మూడు నెలల పాటు పాత పద్ధతిలో పింఛన్లు పంపిణీ చేయాల్సి రావడం ఇబ్బందేనన్నారు. చంద్రబాబును నమ్మితే ప్రజలకు కష్టాలేనన్నారు. ఆలోచించి జగన్‌కు అండగా ప్రజలు నిలవాలన్నారు. అదే విధంగా మంగళవారం జరిగే మేమంతా సిద్ధం జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ ఆర్కే కష్నారెడ్డి, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, ఫజరుల్లా, ఎంపీటీసీ ఆనందరెడ్డి, ఈశ్వర్, గోపాల కష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, జకిర్యా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జ్యోతి ఉత్సవాలు

కడప కల్చరల్ : ఎర్రముక్కపల్లిలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద నుంచి భక్తులు ఊరేగింపుగా బిందు సేవకు తరలి వచ్చారు. పూసలవీధిలోని బోరు వద్ద నుంచి నీటి బిందెలతో భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కల్యా సుధాకర్ అమ్మవారి ఉత్సవాల జ్యోతిని వెలిగించారు. మరో జ్యోతిని కొరముట్ల సుబ్బరాయుడు వెలిగించారు. మొత్తం 16 జ్యోతులతో మేళతాళాల మధ్య బాణాసంచా సందడితో స్థానిక వీధుల్లో ఊరేగింపు భక్తజనరంజకంగా సాగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మనిషికి దైవమిచ్చిన వరం రోజా

– హజరత్ సయ్యద్‌షా అహ్మద్‌పీర్ షహమీరి

కడప కల్చరల్ : ఈ లోకాన్ని సృష్టించిన దేవుడు.. మనిషి నియంత్రణ కోల్పోయే ప్రమాదం నుంచి రక్షించాలని ప్రతి సంవత్సరం ప్రత్యేకించి ఒక నెల పాటు మనిషిని సంస్కరించేందుకు రంజాన్ మాసాన్ని సృష్టించి కఠిన పరీక్ష పెడతారు. నిజానికి అది పేరుకు మాత్రమే పరీక్ష, కానీ ఫలితం మాత్రం మానవుడికి దేవుడిచ్చిన వరమేనని చెప్పవచ్చని కడప నగరానికి చెందిన ఖాన్‌ఖాయే షహమీరియా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా అహ్మద్‌పీర్ షహమీరి సాహెబ్ పేర్కొంటున్నారు. రంజాన్ మాసం కొనసాగుతున్న సందర్భంగా ఆయన ఈ మాసంలో ప్రముఖమైనదిగా భావించే రోజా (ఉపవాసం) గురించి వివరించారు.

– ఆరోగ్యవంతులైన ప్రతి ముస్లిం పవిత్ర రంజాన్ మాసంలో రోజా విధిగా ఆచరించాలి. దేవుడు ఈ లోకానికి మార్గదర్శనం చేస్తూ అందించిన దివ్య ఖురాన్‌లో మనిషి మహోన్నతుడిగా మారేందుకు ఎన్నో విధానాలు సూచించారు. రోజా అందులో ప్రముఖమైనది, పవిత్రమైనది. సంవత్సరంలో కనీసం ఒక నెల విధిగా ఉపవాస దీక్షలు పాటించాలని దైవం ఆజ్ఞాపించారు. ఈ ఉపవాస దీక్షలు పలు పేర్లతో ఇతర మతాలలో కూడా నిర్వహిస్తారు. దీన్నే పర్షియన్ భాషలో రోజా అంటారు.

ధర్మ మార్గంలో.. రోజా ద్వారా మనిషికి ఎంతో మేలు కలుగుతుంది. మనిషి చెడు మార్గంలో వెళ్లడాన్ని నిరోధిస్తుంది. కనీసం కళ్లతోగానీ, నోటితోగానీ, చేతులు, కాళ్లతోగానీ చెడు మార్గం పట్టకూడదని రోజా నియమాలు బోధిస్తాయి. భౌతిక పరమైన ఆకర్షణలేగాక కనీసం మానసికంగా కూడా తప్పుడు ఆలోచన చేయకూడదన్న నియమం ఉంది. మనిషి ఈ మాసమంతా తనకు అత్యవసరమైన ఆహార పానీయాలు వదిలి కనీసం ఉమ్మి కూడా మింగకుండా పరమ నిష్ఠతో ఉంటాడు. నిరంతరం దైవ ప్రార్థనలో ఉంటూ ప్రాపంచిక విషయాలకు దూరంగా ఉంటాడు.

ఆరోగ్యపరంగా...

రోజాల వల్ల మనిషికి శరీరంతోపాటు మనసుపై కూడా అదుపు లభిస్తుంది. ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండడం, అనంతరం ఉపవాస దీక్ష విరమించడం, ఆ తర్వాత మళ్లీ భోజనం స్వీకరించడం, చెడు ఆలోచనలను దరి చేరనీయకపోవడం, అటు శారీరకంగా, ఇటు మానసికంగా మనిషిని అదుపులో ఉంచుతాయి. ఉపవాస సంకల్పంతో ఉషోదయానికి ముందు తీసుకునే ఆహారాన్ని సెహరి అంటారు. కడుపునిండే స్థాయి ఆహారం లభించకపోయినా కనీసం మంచినీళ్లు తాగి అయినా సెహరి నియమాన్ని పాటించడం మంచిది. సూర్యాస్తమయం తర్వాత వెంటనే ఉపవాస దీక్ష విరమించడాన్ని ఇఫ్తార్ అంటారు.

వ్యక్తి అరెస్ట్

కడప అర్బన్: కడప నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న యాసఫ్ అనే వ్యక్తిని సీఐ సీ. భాస్కర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి సోమవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 40 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

చిన్నచౌక్ పరిధిలో... కడప నగర శివార్లలోని చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బైపాస్‌లో ఆర్చీ సమీపంలో వరదరాజులు అనే వ్యక్తి అక్రమంగా బీర్ బాటిళ్లను తరలిస్తుండగా సీఐ నరసింహారెడ్డి తమ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 19 బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.